జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు

**❋ తొలిముర్రుపాలులో రోగ నిరోధక శక్తి**
**❋ ఐసీడీఎస్ పీఓ పి.అరుణ**
**❋ మందసలో ఘనంగా సాగుతున్న తల్లిపాల వారోత్సవాలు**

**మందస, ఆగస్టు 5(వార్త):** బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు కలిగిస్తాయని, తొలిముర్రుపాలులో రోగ నిరోధక శక్తి ఉంటుందని మందస ప్రాజెక్టుఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి పెద్దింటి అరుణ అన్నారు. మందస మండలంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మందస మండలంలోని జిల్లుండ పంచాయతీలో గల ఉమాగిరిలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పీఓ అరుణ మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతీ సంవత్సరం ఆగస్టు 1నుండి 7వరకు నిర్వహించబడతాయన్నారు. దీనిలో భాగంగానే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మందస-1 సెక్టార్ లో గల ఉమాగిరి అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. పుట్టిన గంటలోపు తొలి ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ముర్రపాలు ప్రాధాన్యత తెలియజేయడానికే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు నీరు కూడా పట్టకుండా కేవలం తల్లిపాలే సంపూర్ణ ఆహారం ఇవ్వాలన్నారు. ఇది బిడ్డ మెదడు అభివృద్ధికి, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. అంతకు ముందు పీఓ అరుణ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సాముహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సీహెచ్.వి.రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.బిడ్డలకు తల్లిపాలు ఎంతో మేలుతొలిముర్రుపాలులో రోగ నిరోధక శక్తిఐసీడీఎస్ పీఓ పి.అరుణమందసలో ఘనంగా సాగుతున్నతల్లిపాల వారోత్సవాలుమందస, ఆగస్టు 5(వార్త):బిడ్డలకు



తల్లిపాలు ఎంతో మేలు కలిగిస్తాయని, తొలిముర్రుపాలులో రోగ నిరోధక శక్తి ఉంటుందని మందస ప్రాజెక్టుఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి పెద్దింటి అరుణ అన్నారు. మందస మండలంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మందస మండలంలోని జిల్లుండ పంచాయతీలో గల ఉమాగిరిలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పీఓ అరుణ మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతీ సంవత్సరం ఆగస్టు 1నుండి 7వరకు నిర్వహించబడతాయన్నారు. దీనిలో భాగంగానే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మందస-1 సెక్టార్ లో గల ఉమాగిరి అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. పుట్టిన గంటలోపు తొలి ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ముర్రపాలు ప్రాధాన్యత తెలియజేయడానికే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు నీరు కూడా పట్టకుండా కేవలం తల్లిపాలే సంపూర్ణ ఆహారం ఇవ్వాలన్నారు. ఇది బిడ్డ మెదడు అభివృద్ధికి, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. అంతకు ముందు పీఓ అరుణ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సాముహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సీహెచ్.వి.రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.








## పైడిగాం నీరు విడుదల



**సోంపేట,ఆగస్టు 5 (వార్త):** ఖరీఫ్ సాగు కోసం పైడిగాం ప్రాజెక్టు నుంచి సాగునీటిని టిడిపి నాయకులు బుధవారం విడుదల చేశారు. బాతు పురం సమీపంలో ప్రాజెక్టు హెడ్ వద్ద ప్రధాన ఛానల్‌కు నీరు విడుదల చేసి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నీరు సక్రమంగా ప్రవహించేందుకు ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ కృషితో మంజూరు చేసిన 22 లక్షల రూపాయలతో కాలువ పనులు పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు మూడు గ్రామాలకు సాగునీటి సౌకర్యం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, మడ్డు కోదండరావు, దాసరి దుర్యోధన, బెందాళం బాబురావు, బతకల మోహన్ రావు, ఉత్తరాల బ్రహ్మానందం, సవర సంధ్యారాణి, ఇరిగేషన్ జేఈ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ దాసు సేవలు మరువలేం



**సోంపేట,ఆగస్టు 5 (వార్త):** స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు సేవలు ఎన్నటికీ మరువలేమని స్థానిక తాపీ మేస్త్రీల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఎంపీపీ కార్యాలయానికి బుధవారం చేరుకొని డాక్టర్ దాసును ఘనంగా సన్మానించారు. మేస్త్రీల సంఘ భవన నిర్మాణానికి ఎంపీపీ దాసు తన గ్రాంట్ నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడంతో వారంతా ఎంతగానో హర్షించారు. తమ జీవితాంతం ఇటువంటి సేవను మర్చిపోలేమని పేర్కొన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా ఎంపీపీ చేసిన సహాయం తమ సంఘానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ,సీతారాం, నారాయణరావు శేఖర్ బాలరాజు సత్యారావు, రామారావు, తిరుపతి, బాలరాజు, రుషి, భీమారావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**సోంపేట,ఆగస్టు 5 (వార్త):** మామిడిపల్లి గ్రామానికి చెందిన బత్తిని పూజకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,55,000 ఆర్థిక సహాయాన్ని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బుధవారం అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అశోక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మామిడిపల్లి కి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.


## క్రీడా పోటీలు ప్రారంభం



**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నరసన్నపేట మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. క్రీడలతో పాటు విద్యార్థులలో సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సాంస్కృతిక, విద్యా పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. సత్యవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలతో పాటు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా, సాహిత్య, విజ్ఞాన పోటీలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వరకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా టెట్ ప్రారంభం

**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** నరసన్నపేటలోని టెట్ పరీక్షా కేంద్రంలో బుధవారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. పరీక్షల నిర్వహణకు స్పెషల్ ఆఫీసర్‌గా పేడాడ దాలినాయుడిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.



## డీఎస్సీ-2025పై సీబీఐ విచారణ జరపాలి

**❋ విద్యామంత్రి లోకేష్ రాజీనామా చేయాలి ❋ వైసీపీ నాయకుల డిమాండ్**
**❋ నిరుద్యోగులతో పలాసలో రౌండ్‌టేబుల్ సమావేశం**

**పలాస, ఆగస్టు 5 (వార్త):** డీఎస్సీ-2025లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్సార్సీపీ నాయకులు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, మేధావులు డిమాండ్ చేశారు. అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు. పలాసలోని వైఎస్సార్సీపీ కార్యాలయం ప్రగతి భవన్‌లో బుధవారం వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ (టౌన్ హాల్) సమావేశంలో ఈ మేరకు తీర్మానాలు చేశారు. పలాస నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి ఎన్ని ధనుంజయరావు మాట్లాడుతూ డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. డీఎస్సీ-2025లో అర్హులకు అన్యాయం జరిగి, అనర్హులకు ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని, విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. డీఎస్సీ అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించి ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని, ఈ నెల 10వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు తీసుకెళ్లి ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించాలని నాయకులు సూచించారు. డీఎస్సీలో మెరిట్ సాధించినా ఉద్యోగాలు కోల్పోయిన అభ్యర్థులకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పైల చిట్టి, అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన, యువజన విభాగం అధ్యక్షుడు కొర్రాయి గోపి, డాక్టర్ విభాగం అధ్యక్షుడు జయరాం, వాణిజ్య విభాగం అధ్యక్షుడు తూముల శ్రీను, పాలిన శ్రీనివాస్, డొక్కారు దానయ్య, ఉప్పరపల్లి ఉదయకుమార్, దువ్వాడ రవి,



బడగల బల్లయ్య, చింతాడ గణపతి, దువ్వాడ మధు, సీదిరి త్రినాథ్, బత్తిన లక్ష్మణ్, తమాడ మదన్, తిర్రి రాజారావుతో పాటు పలువురు నాయకులు, విద్యార్థి, యువజన విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు

## దరఖాస్తుల ఆహ్వానం

**❋ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**
**❋ 14 నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ**
**❋ ప్రిన్సిపాల్ లత**



**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లత తెలిపారు. కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆగస్టు 14వ తేదీ నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యార్థులు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా ఉన్నత విద్యాశాఖ మార్గదర్శకాలను పరిశీలించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ లత కోరారు.

## మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలి



**సారవకోట, ఆగస్టు 5(వార్త):** రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి తాగునీటి నాణ్యతను కాపాడాలని సారవకోట మండల ఎంపీడీఓ మోహన్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సారవకోట మండలం చీడిపూడి గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌కు నిర్వహణ, పారిశుద్ధ్యంపై పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ, మంచినీటి ట్యాంకులను నిర్దిష్ట వ్యవధిలో శుభ్రం చేయకపోతే నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. కలుషిత నీటిని వినియోగించడం వల్ల ప్రజలు నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ట్యాంకుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పథకాల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సూచించారు.

### విద్యార్థినుల భద్రతకు

## పటిష్ట చర్యలు తీసుకోవాలి

**❋ ప్రతి కళాశాలలో భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి**
**❋ జిల్లా జనసేన కార్యదర్శి హరీష్ కుమార్ శ్రీకాంత్**

**పలాస, ఆగస్టు 5 (వార్త):** విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పటిష్ట భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని జనసేన జిల్లా కార్యదర్శి హరీష్ కుమార్ శ్రీకాంత్ కోరారు. చదువుకునే వయసులో విద్యార్థినులు భయాందోళనలకు గురికాకుండా సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, విద్యాసంస్థల యాజమాన్యాలపై ఉందన్నారు. ఇటీవల విద్యార్థినుల భద్రతకు సంబంధించిన అంశాల నేపథ్యంలో జిల్లా రీజినల్ ఇన్‌స్పెక్టింగ్ అధికారి (ఆర్ఐఓ)తో మాట్లాడామని, త్వరలోనే కళాశాలల్లో భద్రతా కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే అధికారుల హామీలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి నియోజకవర్గంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అత్యవసర కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నేరుగా కళాశాలలను సందర్శించి విద్యార్థినులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా జనసేన కార్యదర్శి సూచించారు. ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను వెల్లడించే అవకాశాన్ని కల్పించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసిన అనంతరం రాష్ట్ర హోంమంత్రికి సమగ్ర నివేదిక సమర్పించి, విద్యాసంస్థల్లో మహిళా భద్రతకు ప్రత్యేక నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలని శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రతి కళాశాలలో అంతర్గత మహిళా ఫిర్యాదు కమిటీలు (ఐసీసీలు) ఏర్పాటు చేసి, విద్యార్థినులు గోప్యంగా ఫిర్యాదు చేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన విద్యార్థినులపై ఎలాంటి వివక్ష, ఒత్తిడి, బెదిరింపులు లేకుండా రక్షణ కల్పించే వ్యవస్థ అవసరమని జనసేన జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు.విద్యావేత్తలు, విశ్రాంత సైనికాధికారులు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులతో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి కళాశాలల్లో భద్రతా ప్రమాణాలను నిరంతరం పరిశీలించాలని ఆయన కోరారు. విద్యాసంస్థలు విద్యార్థుల్లో భయాన్ని కాదు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని హరీష్ కుమార్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డారు.

## పాస్ పోర్ట్ పోయినది



నేను అనగా జుత్తు రామారావు. తండ్రి పేరు జుత్తు మోహనరావు. మందస మండలంలోని రాంపురం పంచాయతీలో పోస్టు మీలగంగువాడలో గల పి.బిడిమి గ్రామం. తేది.07.07.2026న పి.బిడిమి గ్రామం నుంచి ద్విచక్రవాహనంలో మందస వెళ్తుండగా నా యొక్క బ్యాగ్ దారిలో ఎక్కడో పడిపోయింది. అందులో ఉన్న నా పాస్ పోర్ట్ ఎక్కడో పడిపోయింది. పలుచోట్ల వెతికినా లభ్యం కాలేదు. నా ఆధార్ కార్డు నెంబరు 39659658151. పాస్ పోర్టు నెంబరు. S1604781. ఎవరికైన దొరికితే దయచేసి, నాకు చేరవేయగలరని వినయపూర్వకంగా కోరుతున్నాను. నా ఫోన్ నంబరు:7845019591.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాలిగాం అప్పయ్య చెరువు ఆక్రమణలపై..

# ఆర్డీఓ అప్పలరాజు దర్యాప్తు

### * ఆక్రమణలతో సాగునీరు అందడంలేదని రైతుల ఫిర్యాదు



**మందస, ఆగస్టు 5(వార్త):**మందస మండలంలోని బాలిగాం గ్రామ పంచాయితీ రైతులు గ్రీవెన్స్ దరఖాస్తుతో అధికారులు కదిలారు. బాలిగాం గ్రామ పంచాయితీ పాత ఎన్ హెచ్-5 రోడ్డులో అప్పయ్య చెరువు చెరువు ఉంది. సర్వే నెంబరు 102లో 2-13ఎకరాల భూమి విస్తీర్ణం కలిగి ఉంది. చెరువు ఆయకట్టు విస్తీర్ణము 42ఎకరాలు కలిగి ఉందని రికార్డులు చెబుతున్నాయి. కాగా, చెరువులో పలువురు కొంత భాగాన్ని కొంతమంది నాయకులు ఆక్రమించుకొని మట్టితో కప్పి వేశారని రైతులు ఆరోపిస్తున్నారు. గొకర్ల చెరువు నుండి అప్పన్న చెరువు వరకు నీరు వచ్చు కాలువలు ఆక్రమించి అక్రమ కట్టడాలు లను పరిశీలించడానికి పలాస ఆర్డీఓ అప్పలరాజు, మందస తహసీల్దార్ శ్రీహరిబాబు, సర్వేయర్ బొడ్డపాటి బాబురావు, సిబ్బంది, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బావన దుర్యోధన ఆధ్వర్యంలో కలసి ఆక్రమణకు గురైన చెరువు ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి పరిశీలించారు. అప్పయ్య చెరువు వివరాలను కనుక్కొని ఒక కమిటీ నియమించాలని, వెంటనే దీనిపైన చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించడం జరిగిందని చెబుతున్నారు. సమగ్ర దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకొని రైతాంగానికి చేయూతనివ్వాలని బాలిగాం గ్రామ పంచాయితీ రైతులను ఆదుకోవాలని తెలిపారు. సందర్భంగా స్థానిక రైతులు తమ గోడును అధికారుల వద్ద వెళ్లబోసుకున్నారు. చెరువు ఆక్రమణల కారణంగా దాదాపు 40 ఎకరాల మేర సాగుభూమికి నీరందక పంట తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ఈ సమస్యపై ఈసారైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, చెరువు సరిహద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులతో పాటు మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, నాయకులు గున్న విక్రమ్, పాలిన తాతారావు, బాలిగాం గ్రామ పంచాయతీ పరిధిలోని పలువురు రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### రైతులు బీమా నమోదు చేసుకోవాలి



**మెళియాపుట్టి ఆగస్టు 5 (వార్త):** గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క రైతు పంట బీమా నమోదు చేసుకోవాలని పలాస వ్యవసాయ సంచాలకులు వై శారద అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండల వ్యవసాయధికారి దానకర్ణుడు నేతృత్వంలో మండలంలో గల పాలెం గ్రామంలో బుధవారం రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు శారద మాట్లాడుతూ రైతులకు పలు సలహాలు సూచనలు తెలియజేస్తునే వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆచరిస్తున్న పద్ధతులు, రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో ఏలినినో ప్రభావం ఉన్నందువలన రైతులందరూ కూడా పంటల భీమా కచ్చితంగా నమోదు చేసుకోవాలని వరి పంటకు ఎకరాకి 160 రూపాయలు వంటల భీమా చెల్లించుకోవాలని, పంటల బీమాకు ఆగస్టు 15వ తేదీ ఆఖరి తేదీ నాటికి నమోదు చేసుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతుల పంట మార్పిడి విధానం వైపు మొగ్గు చూపాలని, ఆరుతడి పంటలు పండించే దిశగా ఆలోచన చేసుకోవాలన్నారు. వర్షాధార భూములలో నీటి సదుపాయం తక్కువ ఉన్నచోట వరి పంట పండించరాదని, వరికి బదులుగా ఆరుతడి పంటలైన అపరాలు, రాగి మొదలైన పంటలు పండించాలని కోరారు. అనంతరం అభ్యుదయ రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. దానకర్ణుడు, కూటమి నాయకులు యల్లంనాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు నిహారిక, ప్రేమ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన



**జలుమూరు, ఆగస్టు 5(వార్త):** మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని టెక్కలి డివిజన్ శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఎం. గిరిధర్ సూచించారు. జలుమూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యం (కేజీబీవీ)లో నిర్వహించిన శక్తి యాప్ అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్‌ను అత్యవసర పరిస్థితుల్లో వినియో గించుకోవాలని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. బాలబాలికలు స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి బృందం సిబ్బంది ఆదినారాయణ, పార్వతి పాల్గొని విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, మహిళల భద్రత, వ్యక్తిగత రక్షణకు సంబంధించిన పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

### డీఎస్సీ నియామకాలపై అనవసర విమర్శలు



**నరసన్నపేట, ఆగస్టు 5 (వార్త):** డీఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించే ప్రక్రియపై ముందస్తు విమర్శలు చేయడం సమంజసం కాదని జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యులు బగ్గు లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం విద్యా వ్యవస్థకు మేలు చేసే అంశమని పేర్కొన్నారు. నియామక ప్రక్రియ పూర్తికాకముందే రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, దీనివల్ల అభ్యర్థుల్లో అనవసర ఆందోళన నెలకొనే అవకాశం ఉందన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తయిన అనంతరం ఏవైనా లోపాలు లేదా అక్రమాలు ఉంటే వాటిని ఆధారాలతో బయటపెట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సముచిత మని తెలిపారు. అయితే ఎలాంటి ఆధారాలు లేకుండానే ముందస్తుగా విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, అర్హత, ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చే నియామక వ్యవస్థకు అందరూ సహకరించాలని బగ్గు లక్ష్మణరావు పిలుపునిచ్చారు.

## డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ముందుకు సాగుదాం

### * పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు



**మెళియాపుట్టి, ఆగస్టు 5 (వార్త):** యువత, విద్యార్థులు తలుచుకుంటే దేనినైనా సాధించగలరని తెలియజేస్తూనే డ్రగ్స్ రహిత సమాజానికి ధ్యేయంగా ప్రతి ఒక్కరం ఆ దశగా ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దామని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్-మిషన్ స్పందన్ కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ఎస్‌డీఆర్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞ మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం లేకుండా యువత అంతా సంగతితంగా ఏర్పడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. దాదీ ప్రకాశమణి పుణ్యస్మృతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తహసిల్దార్ పాపారావు, ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, ఎక్సైజ్ సీఐ మీరా సాహెబ్, చాపర బ్రహ్మకుమారిలు సుధా, మోహిని, రాజ్యలక్ష్మి, వనజ, విజయ, బీకే కోటేశ్వరరావు, బీకే నరేంద్ర, బొచ్చు ప్రసాద రావు, బసవ పరమేశ్ రెడ్డి , హేమంత్ చాపర బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం



విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామాలలో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి, వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కుటమి ప్రభుత్వం చేపడుతుందని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. మండలంలో గల కోసమాల గ్రామంలో బుధవారం నాడు రెండేళ్ల నమ్మకం ఇంటింటికి ప్రచారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో ఉన్న స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పార్టీ పూర్వపు పోలిట్ బ్యూరో సభ్యులు కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంటింటా కార్యక్రమం ప్రచారంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలతో పాటు చేపట్టనున్న వివిధ వివిధ సమస్యలు పరిష్కార దశగా స్థానిక ఎమ్మెల్యే మావిడి గోవిందరావు కృషి చేస్తున్నారని తెలియజేస్తునే పలు అంశాలను ప్రజలు వద్ద నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల ప్రధాన కార్యదర్శి బోచ్చు ప్రసాదరావు, మండల యువత అధ్యక్షులు బస్వ పరమేశ్వర్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ సిలార్, సిరిపురం వెంకట్రావు, కత్తిరి ధర్మారావు, సలాన వెంకట్రావు, చింతల ప్రశాంత్ తోపాటు గ్రామ బీఎల్ఏలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన పథకంపై ఆకస్మిక తనిఖీ

**జలుమూరు, ఆగస్టు 5 (వార్త):** శ్రీముఖలింగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బియ్యంలో పురుగులు ఉండటం, వంటలో నాణ్యత లేకపోవడం, పరిశుభ్రత సరిగా పాటించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు, 2024 శ్రీకాకుళం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నాయుడుగారి రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వంట సిబ్బందికి సూచించారు. బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే పలుమార్లు జల్లెడతో శుభ్రపరిచి, నాణ్యమైన బియ్యంతోనే వంట చేయాలని సూచించారు. వర్షాకాలంలో వంటగదిలో రోకలి పురుగులు వంటి కీటకాలు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే సామగ్రి, పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థులకు వేడివేడిగా, రుచికరంగా, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఎలాంటి తారతమ్యం లేకుండా సమానంగా భోజనం వడ్డించాలని, మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అమలు కావాలని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, అవసరమైతే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం

**కొత్తూరు, ఆగస్టు 5 (వార్త):** కొత్తూరు మండలం వసప గ్రామ పంచాయతీ పరిధిలోని బూత్ నంబర్లు 234, 235లో బుధవారం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమం మండల కూటమి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అగతముడి అరుణ్, కొత్తూరు మండల పీఏసీఎస్ అధ్యక్షుడు మాతల గాంధీ, టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ముగితి కృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు బుచ్చి సోమేశ్, టీడీపీ మండల కార్యదర్శి వలురౌతు శంకర్ పాల్గొన్నారు.నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు

## ఈదులవలస విద్యార్థులు

**పోలాకి, ఆగస్టు 5 (వార్త):**ఈదులవలస పీఎంశ్రీ మోడల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వ కారణంగా నిలిచారని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 9వ తరగతి విద్యార్థిని పి. ఝాన్సీ, ఇంటర్మీడియట్ విద్యార్థిని పి. తేజేశ్వరి 600 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారని చెప్పారు. తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించి, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీరామ్మూర్తి, పీడీ నీలం, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

### మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్ ప్రారంభం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 5 (వార్త):**పురుషోత్తపురం ఏ పి మోడల్ స్కూల్ లో కిచెన్ షెడ్ ప్రారంభించారు. 2.5లక్షల రూపాయలు తో జె సి ఐ క్లబ్ నిర్మించింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందలం అశోక్ ప్రారంభించారు ఈ కార్యక్రమం లో దాసరి రాజు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, ఎం ఈ వో సూర్యారావు ప్రిన్సిపాల్ వైకుంఠ రావు, పట్టణ అధ్యక్షులు పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్ గిరీష్ చిన్న వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



**జి.సిగడాం, ఆగస్టు 5 (వార్త):** పాడి పశువుల సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ఉప్పాడ సుమన్ అన్నారు. బుధవారం పెంట గ్రామంలో కూటమి నాయకులు మక్క నారాయణరావు ఆధ్వర్యంలో.పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు లంపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాలకు వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసు కోవటం జరుగుతుందన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్య శిభిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు ఎటువంటి రోగాలు బారిన పడిన దగ్గరిలో ఉన్న పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ తమ్మినేని మంగదేవి, సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

### హరిపురంలో ఇంటింటికీ తెలుగుదేశం




**మందస, ఆగస్టు 5(వార్త):** మందస మండలంలోని హరిపురం గ్రామంలో పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీషమ్మ ఆదేశానుసారం ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. క్లస్టర్ ఇన్ చార్జి దాసరి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ చేపట్టిన పథకాలను వివరించారు. అదేవిధంగా ప్రజలు సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హరిపురం తెలుగుదేశం నాయకులు కొత్ర వైకుంఠరావు, సింగుపురం వెంకటరావు, కణగల తేజేశ్వరరావు, ఎం.ఆదినారాయణ, ఓంప్రకాష్, కె.సోమేశ్ కె.గిరి, బి.నవీన్, జి.లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

### చల్లపేటలో 12న జాబ్ మేళా

*** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

*** ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన వారికి అవకాశం**



**జలుమూరు, ఆగస్టు 5 (వార్త):** జలుమూరు మండలం చల్లపేటలోని వంశధార డిగ్రీ కళాశాలలో ఆగస్టు 12న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నాయి. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాకు ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని ఆ శాఖ అధికారి సాయికుమార్ బుధవారం వెల్లడించారు. ఉద్యోగాలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు మరియు అవసరమైన ఇతర పత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అనుకూలమైన ఉద్యోగాలను పొందాలని అధికారులు కోరారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# కేసులు పెడితే భయపడిపోం

**✳ చింతాడ రవికుమార్ కుటుంబానికి అండగా ఉంటాం ✳ మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు**



**ఆమదాలవలస, ఆగస్టు 5 (వ్రార్త):** కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని మాజీ ఉపముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్‌పై నమోదైన అక్రమ కేసుల నేపథ్యంలో, బుధవారం ఉదయం ఆమదాలవలస మండలం రావికంటిపేట గ్రామంలోని ఆయన నివాసానికి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు విచ్చేశారు. రవికుమార్ కుటుంబ సభ్యులైన తల్లి చింతాడ శ్యామలమ్మ, తమ్ముడు చింతాడ కృష్ణలను నేరుగా కలసి వారిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై కుట్రపూరితంగా కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న చింతాడ రవికుమార్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ తరహా కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, చట్టపరమైన పోరాటం ద్వారా అక్రమ కేసులను తిప్పికొడతామని స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త శ్యామ్ ప్రసాద్ రెడ్డిలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

**✳ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్**
**✳ కొర్ని గ్రామంలో పంటల పరిశీలన**

**శ్రీకాకుళం, ఆగస్టు 5 (వార్త):** ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినా రైతులు ధైర్యం వీడకుండా ప్రత్యామ్నాయ సాగు వైపు అడుగులు వేసి అధిక లాభాలు సాధించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ పిలుపునిచ్చారు. గార మండలం కొర్ని గ్రామంలో వరి పొలాలను బుధవారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న వివిధ రకాల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, ఆయా పంటల ద్వారా రైతులకు సమకూరుతున్న నికర ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ రాబడినిచ్చే పంటలను ఎంచుకోవడం వల్ల ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆర్థికంగా పురోగతి సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు అధికారి పూజారి సత్యనారాయణ, జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖరరావు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బగ్గు రజని, మండల వ్యవసాయ అధికారి దుంపల పద్మావతి, ఉద్యాన అధికారి సునీత, వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గాప్రసాద్‌లతో పాటు స్థానిక రైతులు దశరథరావు, తాత బాబు, సాయికుమార్, సూరిబాబు పాల్గొన్నారు.

## సీదిరి అప్పలరాజు రిమాండ్ పొడిగింపు

**పలాస, ఆగస్టు 5 (వార్త):** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రిమాండ్‌ను శ్రీకాకుళం జిల్లా పలాస కోర్టు పొడిగించింది. మరో 14 రోజులు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్‌పై విచారణను సోంపేట కోర్టు గురువారానికి వాయిదా వేసింది. కుమారుడి రోడ్డు ప్రమాదం కేసులో సాక్ష్యాలు తారుమారు చేశారనే అభియోగాలపై అప్పలరాజును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం సమీపంలోని అంపోలు జైలులో ఉన్నారు.

## బీసీ చట్ట ముసాయిదాపై మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశం



**శ్రీకాకుళం, ఆగస్టు5 (వార్త):** రాష్ట్రంలో బీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక న్యాయానికి మరింత బలమైన చట్టాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అధ్యక్షతన బీసీ ప్రజాప్రతినిధులతో విజయవాడలోని ఫార్ర్చ్యూన్ మురళి హోటల్లో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని బీసీ చట్ట ముసాయిదాపై పలు విలువైన సూచనలు చేశారు. బీసీ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాన్ని మరింత సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలను సమావేశంలో విస్తృతంగా చర్చించారు. చట్టం ద్వారా బీసీలకు మరింత రక్షణ, అభివృద్ధి అవకాశాలు కల్పించే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం తీసుకువస్తున్న చట్టం ఆదర్శవంతంగా ఉండేలా ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటోందని తెలిపారు. బీసీల సాధికారతకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి హక్కులను మరింత బలోపేతం చేసేలా చట్టానికి తుది రూపు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సమాన హక్కుల సాధన లక్ష్యంగా చేపట్టిన బీసీ రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ వర్గాల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాల్సిన అవసరాన్ని వివరించి, బీసీల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ చట్టం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా మరింత బలమైన రక్షణ కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామన్నారు. బీసీల అభ్యున్నతికి పునాది వేసిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలను, బీసీలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చే దిశగా ఈ చట్టం మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గాలు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే వారికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం అత్యంత అవసరమన్నారు. బీసీలపై జరిగే వివక్ష, అన్యాయం, హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు గొండు శంకర్, మామిడి గోవిందరావు, గౌతు శిరీష పాల్గొని తమ అభిప్రాయాలను వివరించారు.

## మధ్యవర్తిత్వంతో కేసులకు త్వరిత పరిష్కారం

**శ్రీకాకుళం, ఆగస్టు5 (వార్త):** కోర్టుల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివాదాలను ఉభయ పక్షాల ఒప్పందంతో వేగంగా పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ విధానం ఎంతో దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు సునీత కొండబోలు స్పష్టం చేశారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా), రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (అప్సా) ఆదేశాల మేరకు చేపట్టిన 'మధ్యవర్తిత్వం దేశం కోసం – 3.0' ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కోర్టులో నిర్వహించిన న్యాయవాది మధ్యవర్తుల సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమంలో ఆమె ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మాట్లాడారు. మధ్యవర్తిత్వ పద్ధతుల ద్వారా కక్షదారులకు ఆర్థిక భారం, సమయం ఆదా అవుతాయని, వివాదాలు స్నేహపూర్వక వాతావరణంలో ముగిసిపోతాయని పేర్కొన్నారు. అనంతరం కేరళకు చెందిన మాస్టర్ ట్రైనర్ పి.సురేష్ కుమార్ ఆన్‌లైన్ ద్వారా హాజరై మధ్యవర్తిత్వంలో పాటించాల్సిన మెలకువలు, రాజీ మార్గాల ప్రాముఖ్యతపై న్యాయవాదులకు విస్తృత అవగాహన కల్పించారు. సమాజంలో న్యాయ సేవల లభ్యతను మరింత సులభతరం చేసేందుకు మధ్యవర్తులు సమర్థవంతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబుతో పాటు జిల్లాలోని పలువురు మధ్యవర్తిత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.



### ప్రజా సానుకూల దృక్పథం

# పెరిగేలా పని చేయాలి

**✳ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఆగస్టు5 (వార్త):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, హాస్టళ్ల నిర్వహణపై ప్రజల్లో సానుకూల దృక్పథం పెంపొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పీపీపీ డేటా ఆధారంగా కలెక్టర్ గంటకు పైగా లోతుగా సమీక్ష నిర్వహించారు. గ్రామీణ తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, అంగన్వాడి, సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రజాభిప్రాయ గణాంకాలను శాఖల వారీగా క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) పనితీరుపై గణాంకాలతో సమీక్ష నిర్వహించగా, 88 శాతానికి పైగా ప్రజలు ప్రభుత్వ సేవల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నట్లు నివేదికలు స్పష్టం చేశాయి. క్షేత్రస్థాయి విచారణలో నాణ్యత పెంచడం ద్వారా ఈ ప్రజా సంతృప్తి స్థాయిని 95 శాతానికి పెంపొందించాలని కలెక్టర్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. వినతిపత్రాల పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని, అందుకే గడువు దాటిన అర్జీల సంఖ్యను సున్నాకి తగ్గించి, 100 శాతం వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడే ప్రజల్లో ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ఆగస్టు మాసానికి జిల్లా స్కోరు 52.70 శాతంగా నమోదైందని, అలాగే వీధిదీపాల నిర్వహణలో 64.63 శాతం సానుకూలత ఉందన్నారు. కొన్ని మండలాల్లో ప్రజాభిప్రాయం తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 3 నుంచి 6 ఏళ్ల పిల్లల విభాగంలో 72.66 శాతం, 6 నుంచి 36 నెలల పిల్లల విభాగంలో 80.58 శాతం సానుకూల దృక్పథం వ్యక్తమైందని, అంగన్‌వాడీ సేవల నాణ్యతను మరింత పెంచాలని స్పష్టం చేశారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యత పెంచాలి:బిసి సంక్షేమ హాస్టళ్లలో ఆగస్టు స్కోరు 70.55 శాతం, బిసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో 77.01 శాతం సానుకూల స్పందన లభించిం దన్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్, హాస్టళ్లలో 77.38 శాతం, ఎస్డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 71.63 శాతం పీపీపీ నమోదైనట్లు వివరించారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో 70.78 శాతం, టిడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 67.93 శాతం సానుకూలత ఉందన్నారు. కొన్ని మండలాల్లో పీపీపీ స్కోరు తక్కువగా ఉండటంపై స్పందిస్తూ.. ప్రతి హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందించేలా క్షేత్రస్థాయి అధి కారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, డిఆర్ఓ విశ్వేశ్వరరావు, సీపీవో, జెడ్పీ సీఈఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**✳ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**





**శ్రీకాకుళం, ఆగస్టు5 (వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు, క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నషా ముక్త యువ వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదంతరం జాయింట్ కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్' అనేది దేశంలో మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 100 వారాల దేశవ్యాప్త ప్రజా ఉద్యమం అని, డ్రగ్స్ రహిత యువతే అభివృద్ధి చెందిన భారతదేశానికి (వికసిత్ భారత్) అతిపెద్ద బలం అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. యువతలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశమన్నారు. మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి నమ్మల కృష్ణ క్రీడలు, ధ్యానం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, యువతను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచడం చేస్తుందన్నారు. డ్రగ్స్ చాప కింద నీరులా యువతను చెడగొడుతుందని అన్నారు. యువతకు నృత్యం, మ్యూజిక్, వ్యాసరచన, పొయిట్రీ, పెయింటింగ్, స్లోగన్స్, రీల్స్, నూకడ్ నాటక్లో పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామని అన్నారు. ప్రొబెషన్ ఎక్సైంజ్ సబ్ ఇన్స్పెక్టర్ బందరు రాజేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బాధ్యతయుతమైన యువతే వికసిత్ భారత్ నిర్మాణానికి బలమైన పునాది అని యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్శ్రీ సీఈవో వివి అప్పలనాయుడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె సూర్యచంద్రరావు, జిల్లా పర్యటకశాఖ అధికారి ఎన్ నారాయణరావు, మేరా యువ భారత్ గణాంకధికారి, కార్యక్రమ సహాయకులు డి.శ్రీనివాస్ రావు, యువతీ యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని కె.సుధా, జిల్లా స్వర్ణ గ్రామ అధికారి జి భాస్కరరావు వారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి ప్రశంస పత్రం బహుకరించారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సెస్ నిధులు కీలకం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు**



**శ్రీకాకుళం, ఆగస్టు5 (వార్త):** గ్రంథాలయాల నిర్వహణకు అత్యంత కీలకమైన గ్రంథాలయ సెస్సును నూరు శాతం వసూలు చేయడంపై పంచాయతీ, పురపాలక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పిరుకట్ల విఠల్ రావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో బుధవారం నిర్వహించిన బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ ఆమోదించిన రూ.11.17 కోట్ల అంచనా బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆధునీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ద్వారా రూ.4కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు కేటాయించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాతర్లపల్లి వద్ద రూ.60లక్షలతో నూతన గ్రంథాలయం అందుబాటులోకి తెచ్చామని, 'ఎర్రన్న విద్య సంకల్పం' ద్వారా 44 శాఖల్లో పోటీ పరీక్షల అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు సరఫరా చేస్తున్నామని వివరించారు. దాతలు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావలసిందిగా కోరారు. కేటాయించిన బడ్జెట్‌లో సిబ్బంది జీతభత్యాలు, పింఛన్లకు రూ. 5.21 కోట్లు, బిడిసి కార్మికులు, ఇతర ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు రూ. 1.68 కోట్లు కేటాయించినట్లు చైర్మన్ స్పష్టం చేశారు. గ్రంథాలయ భవనాల నిర్మాణాలు, ప్రధాన మరమ్మతులు, కాంపౌండ్ వాల్స్ నిర్వహణకు రూ. 1.35 కోట్లు హెచ్చించినట్లు తెలియజేశారు. దినపత్రికలు, వారపత్రికలతో పాటు జిల్లా పరిషత్ గ్రంథాలయ నిధుల నుంచి పుస్తకాల కొనుగోలుకు రూ.కోటి వెచ్చిస్తున్నామని వివరించారు. పాఠకుల డిమాండ్ ఆధారిత పుస్తకాలు, వేసవి శిక్షణ తరగతులు, డిజిటలైజేషన్ ప్రక్రియకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సాంకేతిక పురోగతిలో భాగంగా కంప్యూటర్లు, హార్డ్‌వేర్ కొనుగోలుకు రూ. 25 లక్షలు, ఆఫీస్ ఆటోమేషన్ వ్యవస్థకు రూ. 2.50 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ సహాయ సంచారకులు కె.జగన్నాథరావు, అడల్ట్ దుగేషన్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటరమణ, డిఐపిఆర్ఓ చెన్నకేశవరావు, బోర్డు కార్యదర్శి, సభ్యులు, గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ ఘనత

**✳ అప్కాబ్‌కు ఉత్తమ అవార్డు ✳ అవార్డు అందుకున్న సురేష్, జగదీశ్వరరావు**

**వజ్రపుకొత్తూరు, ఆగస్టు5 (వార్త):** మండలంలోని రైతాంగానికి నిస్వార్థంగా, ఉత్తమ సేవలు అందిస్తూ సహకార రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. సహకార సంఘం చేపట్టిన సేవలను గుర్తించిన ఆప్కాబ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ కు 'ఉత్తమ ప్రతిభ' అవార్డుతో సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆప్కాబ్ వారు ఈనెల 4వ తేదీన విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ కణితి సురేష్, ముఖ్య కార్యనిర్వాహక అధికారి అంది జగదీశ్వరరావు అప్కాబ్ చైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ నిరంతరం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ .రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను ఎటువంటి ఆలస్యం లేకుండా పారదర్శకంగా అందిస్తూ ఈ సంఘం మండలంలోని అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోంది. కేవలం సేవలందించడమే కాకుండా, సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ లాభాల బాటలో నడిపించడంలో చైర్మన్ సురేష్ మరియు ముఖ్య కార్య నిర్వహణ అధికారి అంది జగదీశ్వరరావు మరియు పాలకవర్గం, సిబ్బంది కృషి ఎంతో అభినందనీయమని రైతులు అభిప్రాయపడుతున్నారు. అప్కాబ్ నుంచి ఉత్తమ అవార్డు వజ్రపుకొత్తూరు పిఎసిఎస్‌ను వరించడం పట్ల మండలంలోని రైతులు, సహకార సంఘం సభ్యులు, మరియు స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ కణితి సురేష్, ముఖ్య కార్యనిర్వాహక అధికారి అంది.జగదీశ్వరరావు నాయకత్వ ప్రతిభకు, సంఘం సిబ్బంది అంకితభావానికి ఈ పురస్కారం నిదర్శనమని కొనియాడుతున్నారు. భవిష్యత్తులో ఈ సంఘం ద్వారా రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని అందరూ విశ్వాసం వ్యక్తం చేస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుండి రిలే నిరాహార దీక్షలు

**టెక్కలి, ఆగస్టు5 (వార్త):** డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని, బాధ్యుడైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి టెక్కలిలో వైసిపి రిలే నిరాహార దీక్షలను చేయనున్నట్లు పార్టీ సమన్వయకర్త తిలక్ తెలిపారు. గురువారం నుంచి ఆదివారం వరకు టెక్కలి వైయస్సార్ జంక్షన్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతాయన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ ప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546